అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 05 మే 2024 పేజీలు : 04

# వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- చంద్రబాబు నాయుడు మాటలు నమ్మితే నట్టేట మునిగినట్లే..
- ఫ్యాన్ గుర్తుకుఓటు వేస్తే అందరికీ ఉజ్వల భవిష్యత్తు
- ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు వీరాంజినేయులు, శంకర్‌నారాయణ



మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వీరాంజినేయులు

**శింగనమల, మే 4 ప్రభాతవార్త**

ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ వంతంగాతీర్చి దిద్దుతామని నియోకవర్గ వర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల కేంద్రంలో తిక్కసామిగుడి,రామస్వామి వీధి, పాత అమ్మవారుశాల, అంబేద్కర్ నగర్ చౌడమ్మకట్ట, రామప్ప వీధి, ఆంజినేయస్వామి వీధి,పోతులయ్య కట్ట, గవ్వల వీధి, కోట వీధి, 4వ వార్డు, చింతమాను కొట్టాల, చింతం పేట, గారబావి వీధి, చర్చి కాలనీ, సుగాలి వీధి, శక్తి నగర్, వడ్డేకాలనీ, ఉద్దిబావి చేను కాలనీల్లో మన ఊరికి మన వీర కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, శ్రేణులు జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పార్టీ అడిషనల్ రీజనల్ కోఆర్డినేటర్‌రాగే పరుశురామ్‌తో కలిసి వీరాంజినేయులు, శంకర్ నారాయణ,గడపగడపకు వైఎస్ఆర్ ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా తిక్కయ్యస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, జగన్ చేసిన మేలును వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరాంజినేయులు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడుది నమ్మఇతే నట్టేట మునిగినట్లేనని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల వేళ జతకట్టిన బిజెపి, జనసేన టిడిపిలను జనం నమ్మడం లేదని ఓటుతోనే వారికి బుద్ధి చెబుతారన్నారు. పథకాలు పొందేందుకు సీఎం జగన్ పాలనలో అవినీతి, లంచగొండి తనం పెద్దమనుషులసిఫార్సులు అక్కర లేదన్నారు. అదే చంద్రబాబుపాలనలో అయితే జన్మభూమి కమిటీ చుట్టూ లబ్దిదారులు తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. 2024లో మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి పేదల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటారని, అధికారం కో సం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, నెరవేరని హామీలతో ప్రజల్ని మోసం చేడానికి వస్తున్నారన్నారు. పేదప్రజలకు సంక్షేమం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, నాగరత్నమ్మ, రమణారెడ్డి, రాఘవరెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వైసీపీ రోడ్ షోకు విశేష స్పందన

# నేడు ధర్మవరంకి అమిత్‌షా, చంద్రబాబురాక





**అనంతపురం, మే 4 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి విచ్చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు ధర్మవరంలోని బత్తలపల్లికాలనీలోని సిఎన్‌బి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొంటున్నారు. ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కి మద్దతుగా ఏర్పాటు చేసే సభలో ముఖ్య అతిథులుగా వీరు పాల్గొంటున్నారు.

# మోసాల బాబు మాటలు నమ్మవద్దు

❖ దీపిక, శాంతమ్మలను గెలిపించండి
❖ హిందూపురం భారీ సభలో సీఎం జగన్



హిందూపురంలో ప్రసంగిస్తున్న సీఎం జగన్ చిత్రంలో దీపిక, శాంతమ్మ

**హిందూపురం, మే 4 ప్రభాతవార్త**

మోసాలు, అబద్దాలకు మారుపేరైన చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మవద్దని, ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటేస్తేనే పథకాలు కొనసాగింపు జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పార్లమెంట్ కేంద్రం హిందూపురంలో శనివారం మిట్ట మధ్యాహ్నం జరిగిన భారీ బహిరంగసభకు అశేష జనవాహిని తరలివచ్చారు. పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సభలో జగన్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యే లేదా ఎంపిను గెలిపించడం వరకే కాదని, విశ్వసనీయత కలిగిన జగన్ పాలనకు, అబద్దాల చంద్రబాబు కూటమికి మధ్య జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు జరుగుతుందని, చంద్రబాబుకు ఓటు వేస్తే ఆగిపోతాయని హెచ్చరించారు. రాజకీయాలు దిగజారి పోయాయని, భయంకరమైన అబద్దాల ప్రచారం చేస్తున్నారని బాబు కూటమిపై మండిపడ్డారు. ఈ మధ్య ఇంకో అబద్దం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇంటింటికి ఐవిఆర్ఎస్ ఫోన్లు చేస్తూ దిక్కుమాలిన ప్రచారం చేస్తున్నారని, అసలు ఆ చట్టం అంటే ఏందో చంద్రబాబు తెలుసుకోవాలని హితవు చెప్పారు. ఇది అమలులోకి వస్తే పెద్ద సంస్కరణ అవుతుందని తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూములపై రైతులకే సర్వహక్కులు, ఎవరి మాటలు నమ్మవద్దని సూచించారు. తన మనషులతో పెన్షన్లను ఆపివేయించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. బాబు నిర్వాకం వల్ల అవ్వాతాతలు తిట్టుకుంటుంటే ఆ నెపం కూడా ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇంతకంటే దుర్మార్గం వుంటుందా అని ప్రశ్నించారు. భూ వివాదాలు వుండవు కోర్టులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం వుండదు, రైతులకు భూమిపై సంపూర్ణ హక్కు ఇవ్వడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని వివరించారు. మీ బిడ్డ జగన్ ఇచ్చే గ్యారెంటీ అని, రైతుల కోసం జరుగుతున్న సర్వే ఇది, సరిహద్దుల్ని పెట్టి రికార్డులు అప్‌డేట్ చేస్తున్నాం.. ఆ రైతుకే హక్కు పత్రం అందిస్తున్నాం..ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగినాయి.. ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు.. మీ బిడ్డ వల్ల మంచి జరిగి వుంటేనే ఓటు వేయండి అని కోరారు. పథకాల అమలులో ఎక్కడా లంచాలు లేకుండా పారదర్శక పాలన అన్నారు. 59 నెలల పాలనలో విప్లవాత్మకన మార్పులు తీసుకొచ్చి రూ.2.70 లక్షల కోట్ల రూపాయలు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డిబేట్ ద్వారా బటన్ నొక్కి జమ చేశామన్నారు. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఉద్యోగాలు వుంటే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. మరోవైపు 75 ఏళ్ల ముసలాయన 14 ఏళ్లు సిఎంగా చేశారని అంటాడు, మరి ఇదే చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా ఒక్కటైనా ఆయన చేసిన మంచి గుర్తుకు వస్తుందా అని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని వాటిని వివరిస్తూ నిలదీశారు. ఆ మూడు పార్టీలను నమ్మవద్దన్నారు. హిందూపురంలో నా చెల్లెలు దీపికమ్మను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని హిందూపురానికి ఇంకా మంచి చేస్తానని హామి ఇచ్చారు. మరో చెల్లెమ్మ ఎంపి అభ్యర్థి శాంతమ్మ మనసు వెన్నలాంటిదని వర్ణిస్తూ గెలిపించాలని కోరారు. ఏపిలో 175 అసెంబ్లీ, 25 ఎంపి స్థానాలు వైసిపి గెలుపొందేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. మండుటెండను సైతం లెక్క చేయక చిరునవ్వుతో సభలో ప్రజలు వున్నారని జగన్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.10 గంటలకు ప్రారంభమైన సిఎం ప్రసంగం 40 నిమిషాల పాటు కొనసాగింది. ఆద్యంతం ప్రజలు జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తించారు. పార్టీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎన్‌టిఆర్ సతీమణి లక్ష్మీపార్వతి కూడా బస్సుపై సిఎం వెంట వున్నారు. నాయకులు చల్లపల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెనుకొండ, మడకశిర అభ్యర్థులు ఉషాశ్రీ, ఈరలకప్ప, జిల్లా అధ్యక్షులు నవీన్, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఆర్‌కె ఫిర్దోస్ ఖలీల్, లేపాక్షి ఆలయం ట్రస్టు ఛైర్మన్ కరణం రమానందన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్నవారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 04, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ఎన్నికల విధులకు కేటాయించి సిబ్బంది ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని చిన్నంపల్లి ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లోను ప్రధాన కార్యస్థానంలో మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విధులు కేటాయించబడిన సిబ్బంది పోలీస్, అత్యవసర సేవలు తదితర శాఖల సిబ్బంది ఎవరూ ఆందోళన చెందవలసి అవసరం లేదని ఏ నియోజకవర్గంలో వారు పని చేస్తున్నారో ఆ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చన్నారు.శనివారం పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, శిక్షణ అనంతరం 250 మంది పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకున్నారన్నారు. మడకశిర నియోజకవర్గంలో 10 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, హిందూపురం నియోజకవర్గంలో 64, పెనుకొండలో 54, పుట్టపర్తి 55, ధర్మవరం 26, కదిరి 41 మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సద్వినియోగం చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ జిల్లాలోనే ఓటరుగా నమోదై ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలోల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ఈ నెల 6వ తేదిన జిల్లాలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా జనరల్ అబ్జర్వర్ అన్బుకుమార్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహాశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకునేలా చర్యలు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 4 ప్రభాతవార్త**

ఎలాంటి ఇబ్బంది లేకుండా పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని పంగల్‌రోడ్డులో వున్న డిటిడిసి కేంద్రంలో రాప్తాడు అసెంబ్లీ, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, నగరంలోని డ్వామా కార్యాలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఇతర జిల్లాలకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం మొదలైందని ఇందులో భాగంగా

మిగతా 3లో...

# తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి భారీ జనం





ప్రచారం నిర్వహిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మే 4 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది పంచాయితీ పరిధిలోని ఎస్‌హెచ్ కాలనీ, సుద్దుకుంట పల్లి గ్రామాల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టిన ఎన్కిల ప్రచారానికి భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు తరలి వచ్చారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబము లబ్ది పొందినదని ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే అన్నారు. హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మను, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివబాల, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్..జనసముద్రం



- 40 డిగ్రీల ఎండలోను చెదరని అభిమానం
- సిఎం సభ భారీ సక్సెస్
- వైసిపిలో సమరోత్సాహం

**హిందూపురం, మే 4 ప్రభాతవార్త**

వైసిపి అధినేత, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరైన బహిరంగసభకు భారీ సంఖ్యలో జనం తరలిరావడంతో హిందూపురం జన సముద్రాన్ని తలపించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్న జగన్ శనివారం హిందూపురంలో ఎన్నికల సమరభేరి పూరించారు. జగన్‌ను చూసేందుకు జనం వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీపడ్డారు. కొన్ని రోజుల క్రితం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక నామినేషన్ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో తరలివచ్చిన జనం పార్టీకి కొత్త జోష్ నింపిన క్రమంలో అంతకు రెండింతలు భారీ సక్సెస్ చేయాలని పార్టీ నేతలు చల్లా పల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాయకులందరి సమన్వయంతో సిఎం సభను సూపర్ హిట్ చేశారు. కేవలం మూడు రోజుల కిందటే సిఎం హిందూపురంలో సభకు వస్తున్నారని సమాచారం వచ్చినప్పటికీ పార్టీ నాయకులు నవీన్‌నిశ్చల్, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, అబ్దుల్‌గని, ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి తీవ్ర స్థాయిలో కసరత్తు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్, పట్టణ ప్రాంతాల నుండి కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. పట్టణంలో

మిగతా 3లో...

# సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసుకోండి

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోండి: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**అనంతపురం, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి**

సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. శనివారం ఆయన తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని చిన్న పొలమడ, పెద్ద పొలమడ, పెద్దవడుగూరు మండలం కిష్టపాడు గ్రామాల లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను

మిగతా 3లో...



తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

04ATP13_04ATP13.qxd 04-05-2024 PM 10:51 Page 1



# రాజ్యాంగం, సెక్యూలరిజంపై టిడిపి, వైసిపి పార్టీలు స్పష్టత తెలియచేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెనక్కు తీసుకోవాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు రామకృష్ణ

**అనంతపురం కలెక్టరేట్, మే 4 ప్రభాతవార్త**

రాజ్యాంగంలో చేర్చిన సెక్యూలరిజం తొలగిస్తామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్‌గౌతమ్ చెప్పడం జరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అనంతకుమార్ హెగ్డే బిజెపి ఎంపి మాకు పూర్తి మెజార్టీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం జరిగిందన్నారు. అప్పట్లో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం రావడంతో బిజెపి నాయకులు అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని బిజెపి విధానం కాదని పేర్కొన్నారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతారన్నారు. టిడిపి, జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగం సెక్యూలరిజంపై స్పష్టంగా ప్రజలకు తెలియచేయాలన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు శాతం మైనార్టీ రిజర్వేషన్ ఇచ్చే ప్రసక్తేలేదని చెప్పడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు మైనార్టీలతో సమావేశం ఏర్పాటు చేసుకుని 4 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం ఆశ్చర్యకరంగా వుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ల్యాండ్ గ్రాఫ్ యాక్టివ్‌పై అజయ్‌కలాం ద్వారా యాక్ట్ చాలా ఉపయోగమని ఓటర్లకు తెలియచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ యాక్ట్ సరైందికాదని తక్షణమే వెనక్కు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వృద్దులకు పెన్షన్లు అందించే విషయంలో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఇచ్చిన ఆదేశాలను పక్కనపెట్టి అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయ లబ్ది కోసం వృద్ధులను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పెన్షన్ తీసుకునే వృద్ధులు ఎండలకు తట్టుకోలేక 7 మందికిపైగా మరణించడంపట్ల ఆపాపం అధికారులదేనన్నారు. లిక్కర్, డబ్బులు దొరుకుతున్నప్పటికి ఒక్క అభ్యర్థిని కూడా అరెస్ట్ చేయకపోవడంపై ఎన్నికల అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కయ్యారా అనిపిస్తోందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులుగా సిపిఐ పార్టీ అనంత అభ్యర్థి జాఫర్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, అనంత పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లికార్జునను హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. ఇందుకు నిదర్శనంగా ధర్మవరంలో వైసిపి పార్టీ వారు ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మల్లికార్జున, అనంత జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులతో మాట్లాడి చికిత్స అందిస్తాం..

**- ఇంటర్ విద్యార్థికి అమిలినేని హామీ**



అమిలినేని సురేంద్రబాబుతో విద్యార్థిని

**కళ్యాణదుర్గం టౌన్, మే 4 ప్రభాతవార్త**

మండలంలోని బోరం పల్లి గ్రామానికి చెందిన లహరి బ్రెయిన్ సంబంధి చిన వ్యాధితో బాధపడుతోంది. అందుకు హైదరాబాద్ నిమ్స్‌లో ఆపరేషన్ చేయాలని అందుకు ఖర్చుఅవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ విద్యార్థి కుటుంబ సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆశ్రయిం చారు. ఇందుకు స్పందించిన కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు వైద్యులతో మాట్లాడారు. విద్యార్థికి ఆపరేషన్ మొదలు పెట్టాలని ఆసుపత్రి వారిని కోరారు. ఈ నెల 15వ తేది ఆపరేషన్‌కు సిద్దం చేస్తామని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఇంటర్ చదువుతున్న లహరి కొన్ని సంవత్సరాలు క్రితం వారి నాన్న కూడా అనారోగ్యంతో మృతి చెందారు. మా నాన్నకూడా దాదాపు 30 లక్షలు ఖర్చు పెట్టామని అమిలినేని సురేంద్రబాబు కు నాకు తండ్రిగా పలకరించి నాకు చికిత్స చేయిస్తానని తెలిపారని విద్యార్థి ఆనందం వ్యక్తం చేసింది. బాగా చదువుకోవాలని, ఏమైనా చదువు విషయంలో ఇబ్బందులు ఎదురైతే తనను సంప్రదించాలని సురేంద్రబాబు తెలిపారని విద్యార్థి తెలిపింది.

## ఏపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా మాంచో ఫెర్రర్

**- ఏడిసిఏ సెక్రటరి కె.మధు ఆచారి**




డిక్లరేషన్ ఫామ్ అందుకుంటున్న మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,మే 4,ప్రభాతవార్త:**

అంధ్ర క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడి సమావేశంలో శనివారం ఏసిఏ అధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి,కార్యదర్శి ఎస్.ఆర్.గోఫినాథ్‌రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రోహిత్‌రెడ్డి,ఎన్నికల అధికారి రమాకాంత్‌రెడ్డి,ఏసిఏ ఆంధ్ర ప్రిమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా మాంచో ఫెర్రర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఏసిఏ సభ్యులు తదితరులు హాజరైనారు.ఎన్నికల అధికారి రమాకాంత్‌రెడ్డి డిక్లరేషన్ ఫామ్‌ను మాంచో ఫెర్రర్‌కు అందజేశారు.ఏసిఎస్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు.

## అక్రమ మద్యం సరఫరాపై నిఘా పెంచండి

**-ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి కమిషనర్ విజయ్ శేఖర్**



సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటి కమీషన్ విజయ్‌శేఖర్

**పుట్టపర్తి టౌన్ మే 04 ప్రభాతవార్త**

అక్రమ మద్యం సరఫరా చేసే మార్గలలో రూట్‌వాచ్‌లు మరియు నిఘా పెంచాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటి కమిషనర్ విజయ్ శేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన శనివారం పుట్టర్తి స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను తనిఖీచేశారు అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కర్ణాటక సరిహద్దు మరియు రాష్ట్రంలో నిఘాను పెంచాలని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తగిన చోటచెక్‌పోస్టులు ఏర్పాట్లుచేసి అక్రమమద్యం తరలింపును అరికట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాపులపై నిఘాపెంచాలని వాటి నిర్మూలనకు తగినచర్యలు చేపట్టాలన్నారు.సత్యసాయి జిల్లాకు సమీపప్రాంతమైన కర్ణాటక నుంచి మద్యం తరలింపు అత్యధికంగా ఉందని వాటిపై ఎప్పటికప్పుడు తకిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు.పాతనేరస్తులపై నిఘా ఉంచాలని వాహనాలకు క్షుణ్ణంగా పరిశిలించా తనిఖీలు చేపట్టాలన్నారు.విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టిడిపి అధికారంలోకి వస్తేనే రైతు సంక్షేమం

**- నిరుద్యోగులకు నెలకు 3వేల నిరుద్యోగ భృతి**



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి

**కొత్తచెరువు మే 04 ప్రభాతవార్త**

టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు ముఖ్య మంత్రి అయితే రైతుల సంక్షేమం కోసమే టిడిపి ప్రభుత్వ పని చేస్తుందని నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నా రు.కొత్తచెరువు మండలం లో శనివారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి గుంగిపల్లి, మామి ళ్ళకుంట క్రాస్ గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ళ పాలనలో నిరుద్యోగులకు ఒక నోటిఫికేషన్ కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇవ్వలేదని ఆమె గుర్తు చేశారు.టిడిపి అధికారంలోకి రాగానే డిఎస్సి నోటిఫికేషన్ పై తొలి సంతకం చేస్తామన్నారు అదేవిధంగా నిరుద్యోగ యవతి,యువకులకు ప్రతి నెలా 3వేల నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు.అన్నదానతకు ఆదుకోనేందుకు ప్రతి ఏటా 20 వేల రైతులకు పంట పెట్టుబడి ఆర్థిక సాయం అందజేస్తామన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రజలక చేసిందేమీ లేదన్నారు.నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన అభివృద్ధి ఎక్కడా కనిపించదూ అన్నారు.కనీసం గ్రామాల్లో ప్రజలు త్రాగడానికి నీరు కూడా దొరకని పరిస్థితిని గుర్తు చేశారు.ఇలాంటి ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి,పార్లమెంట్ అభ్యర్థి పార్ధసారధి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేటాయించిన విధులపై పూర్తీ అవగాహన కలిగి ఉండాలి

**-జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్**



పీఓ, ఏపీఓల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్

**ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పీఓలు, ఏపీఓలు వారికి కేటా యించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ సూచించారు. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాధారణ ఎన్నికలపై పీఓ, ఏపీఓలకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం జరుగగా జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఎన్నికల కోసం నియమించిన పీఓలు, ఏపీఓలు విధుల గురించి పూర్తిగా తెలుసుకోవాల న్నారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాల అత్యంత ముఖ్యమని, శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నా రు. సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపా ట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ రోజున అందరూ సరైన సమయంలో కేటాయించిన విధులకు హాజరు కావాలని ఆదేశించారు. కేటాయించిన విధుల్లో అలసత్వం కనబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పీఓలు, ఏపీఓలు పారదర్శకంగా పనిచేయాలని, ఎన్నికలను విజయవంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, వ్యవసాయశాఖ ఏడీ చంద్రానాయక్, ఏఎల్ఎంటీఎస్, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు ప్రశాంతంగా ఉండాలన్నదే మా లక్ష్యం

**- ఇచ్చిన మాటపై నిలబడే హరే నాయకులు - ఎన్నికల కోసం హామీలు ఇచ్చి ఎన్నిసార్లు మ ఓసం చేస్తారు**

**- మేము చేస్తామంటే చెబుతాం.. అది చేసి చూపిస్తాం.. - ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత**



పచారం నిర్వహిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మే 4 ప్రభాతవార్త**

గ్రామాలు ప్రశాంతంగా ఉండాలన్నది మా లక్ష్యం అని నాయకుడంటే మాట మీద నిలబడాలి, ఎన్నికల కోసం హామీలు ఇవ్వడం, ఆ తర్వాత అంతా చేసినట్టు ప్రజల్ని మభ్య పెట్టడం సరైన పద్దతి కాదని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత చురకలంటించారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండలంలోని, పులేటిపల్లి, కోటంపల్లి, పైలలో యలపల్లి, నరసింగరాయునిపల్లి, ఓబుళంపల్లి, ప్రసన్నాయపేట, ఆమిదాల కుంట, నాగిశెట్టిపల్లి, కనుముక్కల గ్రామాలలో, ఆమె ఎన్నికల, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రతి గ్రామంలో ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కొన్ని గ్రామాల్లో పూల వర్షం కురిపిస్తూ ముందుకు సాగారు. రోడ్ షోలతోపాటు ఇంటింటా వెళ్తూ కూటమి పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామాల్లో టిడిపి హయాంలో ఏప కార్యక్రమాలు చేశ్యామన్నది వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో ఒక్కసారి చూసుకోవాలన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం వచ్చి ఉండి ఉంటే.. చెన్నేకొత్తపల్లి మండలం హంద్రీనీవా నీటితో సమస్యశ్యామలం అయి ఉండేదన్నారు. కానీ సానుభూతి మాటలు, గొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రకాష్‌రెడ్డి లక్ష ఎకరాలకు నీరు ఇచ్చామని వచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. ఈ సారి వచ్చేది తెలుగుదేశ ంపార్టీనేని, పేరూరు ప్రాజెక్టుకు నీరిస్తామని, పరిటాల కుటుంబం మాట ఇచ్చిందంటే.. దానికి కట్టుబడి ఉంటుదన్నారు. గ్రామాల్లో ప్రశాంతత ఉండాలన్నదే మా ఉద్దేశ్యం అని, అందుకే ప్రకాష్‌రెడ్డి సోదరులు దాడులు చేస్తున్నా.. కొన్ని సార్లు భరించామన్నారు. అదే తాను మంత్రిగా ఉన్నప్పుడు దాడులు చేయాలనుకుంటే.. మీరు బయటకు వచ్చే వారా అని అన్నారు. ఇప్పటి వరకు సహించామని, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ప్రజలంతా ఆలోచించుకుని ఎవరు న్యాయం చేస్తారో వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న,ఎమ్మెల్యే,శ్రీధర్‌రెడ్డి,ఆర్జే రత్నాకర్

**పుట్టపర్తి రూరల్ మే 04 ప్రభాతవార్త**

హిందుపురం పర్యటన సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి,ఎమ్మెల్యే,వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఆయన శనివారం ఉదయం 10;55 నిమిషాలకు గన్నవరం నుండి నేరుగా ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు.అనంతరం ఇక్కడ నుండి 11;10నిమిషాలకు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో హిందుపురం బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయం లోరాష్ట్రమంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, వైసిపి నాయకులు వడ్డె వేణుగోపాల్,సంస్కృతి కళాశాల చైర్మెన్ మిజయ్‌కుమార్,డాక్టర్ గోపాల్‌రెడ్డి,ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు బైపాస్‌రోడ్డు వైపు మళ్లించారు. ముఖ్యమంత్రిరాక సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయం గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు.

## అర్బన్‌కు ధీటుగా నాలుగు పంచాయితీలను తీర్చి దిద్దాం

**- మరోమారు ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తాం.. - అర్బన్‌ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మే 4 ప్రభాతవార్త**

అనంతపురం నగరానికి ధీటుగా అర్బన్ నియోకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలను తీర్చి దిద్దామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం నగరంలోని 8వ డివిజన్‌లో సాయంత్రం రాజీవ్ కాలనీ పంచాయితీలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాజీవ్ కాలనీ పంచాయితీలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తోపాటు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, స్థానిక సర్పంచు ఆశాబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్‌కాలని పంచాయితీని అనంతపురం నగరానికి ధీటుగా మౌలిక వసతులు పెంపొందించడంతోపాటు రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామన్నారు. అర్థాంతరంగా ఆగిన రాజీవ్ కాలనీ బ్రిడ్జిని ప్రత్యేకంగా నిదులను విడుదల చేయించి పూర్తి చేయించామన్నారు. రాజీవ్ కాలనీ ప్రజలకు పరిపాలనను చేరువ చేయడానికైన నూతనసచివాలయాల భవనాలనిర్మాణాలతోపాటు ఆరోగ్య సంరక్షణకై వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి పక్క భవనాలను నిర్మించి ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ముఖ్యమంత్రిసహకారంతో గతంలో ఎన్నడూ లేని రీతిలో కోట్లాదిరూపాయలు ఖర్చు చేసిరోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామన్నారు. మీ కళ్లముందు జరిగిన అభివృద్ధిని చూసి మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా మాలగుండ్ల శంకర్‌నారాయణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అడుగడుగునా ఆదరాభిమానాలు చూపించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధుల, వైసీపీ నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదర్శ వంతంగా తీర్చి దిద్దుతాం

**- ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్**



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మద్

**కదిరి, మే 4 ప్రభాతవార్త**

నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి కదిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండల పరిధిలోని మద్దివారి గొంది, వేపరాళ్ల, సామాల గొంది, కురుమామిడి, సోమయాజులు పల్లి, మల్లమీదపల్లి పంచాయితీలలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మగ్బుల్ అహ్మద్ గ్రామంలోకి ప్రవేశించగానే ఆ ప్రాంత ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఇంటిటా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. తాను అందరి నాయకుళ్లా క ఆదని, తమకు ఎన్ని కష్టాలు, ఇబ్బందులు వచ్చినా మీలోనే ఉంటూ మీ కుటుంబంలో ఒక్కడిగా ఉంటూ మీ సమస్యలు తీరుస్తానని భరోసా ఇచ్చారు. 14 ఏళ్ల బాబు పాలనలో నిరుపేదల వైపు కన్నెత్తి చూడని చంద్రబాబు నేడు అన్ని ఉచితాలు ఇస్తానంటూ తప్పుడు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. నా పాలన నచ్చితేనే నాకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్ మాదిరి బాబు తన పాలనను చూపించి ఓటు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేస్తామని చెప్పడం పోయి ప్రత్యర్థులను అంతం చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న కూటమి సభ్యులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నారు. గడిచిన ఐదేళ్లలో వాలెంటరీ వ్యవస్థతోపాటు వైసీపీ అమలు చేసిన పథకాలన్నింటినీ వ్యతిరేకించిన బాబు, పవన్ కళ్యాణ్‌లు ఇప్పుడు వాటిని అమలు చేయడంతోపాటు వాలెంటరీ వేతనాలు పెంచుతామని మభ్య పెడుతున్నారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలు కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాల కృష్ణ, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి జగన్, జడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీందర్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆ పంచాయితీ సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పేదల సంక్షేమమే వైఎస్ఆర్‌సిపి లక్ష్యం

**: ఎన్నికల ప్రచారంలో మగ్బుల్ తనయుడు బిఎస్.అఖిల్**

పేదల సంక్షేమమే వైఎస్ఆర్‌సిపి లక్ష్యమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు బిఎస్.అఖిల్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని తనకల్లు మండల పరిధిలోని కుండ మరవ, పెద్ద కడవరవారిపల్లి, బండ్రేవారిపల్లి, గొల్లవారిపల్లి కాలనీ, దుగినేపల్లిలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త ఎస్ఎండి ఇస్మాయిల్, వైసీపీ నాయకులు సాదత్ అలీఖాన్, ఎంజి.రెడ్డి, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, నాయకులు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, దేశాయి భక్త వత్సల రెడ్డి, దేశాయి శ్రీకాంత్‌రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బై భాస్కర్‌రెడ్డి, బిఎస్.కలాం, ముస్తఫా, బిఎస్.నిజాం, బాబాఫకృద్దీన్, జవహరుద్దీన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం ఇంత నీచానికి దిగజారుతారా..

- అసదుద్దీన్ ఏం చెప్పాడు.. మీరు ఏం ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో మా పొత్తు
- శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ వ్యాఖ్యలు



మాట్లాడుతున్న శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్

**అనంతపురం అర్బన్, మే 4 ప్రభాతవార్త**

వైఎస్ఆర్సిపి నాయకులకు ఓట్ల కోసం ఎంత నీచానికైనా దిగజారుతారని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అన్నారు. అనంతపురం నగరంలో టిడిపి అర్బన్ కార్యాలయంలో శనివారం ఆయన మైనార్టీ నాయకులతో కలిసి మీడియా సామవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన ఎంపి అసదుద్దీన్ ఒవైసి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు గురించి మాట్లాడుతుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు అసదుద్దీన్‌కు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఏం తెలుసని, ఎప్పుడైనా ఆయన ఇక్కడ పరిస్థితులు చూశారా అని నిలదీశారు. వాస్తవాలు ఏమీ తెలియకుండా నిత్యం చంద్రబాబుపై విషం కక్కుతుంటారన్నారు. మరోవైపు అసదుద్దీన్ మాట్లాడింది ఒకటైతే.. ఇక్కడ ప్రచారం చేసేది మరొకటని అన్నారు. అసలు అసదుద్దీన్ ఏమి మాట్లాడారు.. వైసీపీ నాయకులు వారి అనుకూల మీడియా ఏం ప్రచారం చేసుకుంటోందని వీడ ఇయోలు చూపించారు. 4 శాతం రిజర్వేషన్లకు భంగం కల్గకుండా కాపాడే బాధ్యత నాది అని చంద్రబాబు స్పష్టంగా చెప్పినా, దీనిపై వైసీపీ నాయకులు చంద్రబాబు అసలు స్పందించలేదని చెప్పడం సరైంది కాదన్నారు. దీనిపై చంద్రబాబు ఎప్పుడో స్పష్టత ఇచ్చారన్నారు. ఈ పత్రికా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహ్మద్, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్ పాల్గొన్నారు.

## గ్రామాలు బాగుండాలంటే.. ఎన్డిఏ కూటమిని గెలిపించండి

- పంచాయితీ రాజ్ ఉద్యమకారుడు దగ్గుపాటిని గెలిపించుకుంటాం




మాట్లాడుతున్న రాజేంద్ర ప్రసాద్

**అనంతపురం అర్బన్, మే 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో గ్రామాలు భాగండాలంటే.. ఎన్డీఏ కూటమిని గెలిపించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిడిపి మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం టిడిపి అర్బన్ నియోజకవర్గంలో సర్పంచుల సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ గతంలో గ్రామ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అలాగే పంచాయితీ రాజ్ ఉద్యమాల్లో పాల్గొన్నాడన్నారు. మాపై నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చారని అందుకే దగ్గుపాటిని గెలిపించుకుంటామన్నారు. జగన్ ప్రభుత్వంలో ఈ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందని ఆయన విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రజలంతా ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్పంచుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ, ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు వేలూరు రంగయ్య, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, సభ్యులు వీరేష్ పాల్గొన్నారు.

## మా అధ్యక్షులు ఆదేశాల మేరకు పొత్తుధర్మం పాటిస్తున్నాం



సంజీవరాయుడును సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, మే 4 ప్రభాతవార్త**

మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాపొత్తు ధర్మాన్నిపాటిస్తున్నామని బలిజ ఆత్మగౌరవాన్ని ఎవరు దెబ్బతీయలేరని ప్రజా ప్రభుత్వ స్థాపనలో బలిజల క్రియాశీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంతోనే కాపు బలిజ సంక్షేమ సేన పని చేస్తుందని కాపు బలిజ సంక్షేమ సేన అనంతపురం జిల్లా నూతన అధ్యక్షులు సంజీవరాయుడు స్పష్టం చేశారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సంజీవరాయుడు పలువురు బలిజ సోదరులు ప్రముఖులు, జనసేన నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరాయుడు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని అర్బన్ నియోజకవర్గంతోపాటు పలు నియో జకవర్గాల్లో బలిజలు గెలుపు నిర్ణేతలుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాపు బలిజ సంక్షేమ సేన నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ, రామాంజినేయులు, రిటైర్డ్ ఏఎస్ఐ రంగనాయకులు, జక్కిరెడ్డి రామ్మోహన్, సురేష్, తోట ప్రకాష్, ప్రశాంత్, శీన, కిష్టప్ప, వెంకటేషులు, శేషు, మహిళలు పేరూరు మహాలక్ష్మి, అంబికా, మధులిక, రేఖ, కృష్ణవేణి, ప్రమీల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జగన్..జనసముద్రం

**మొదటిపేజీ తరువాయి...** ప్రధాన రహదారులన్నీ జనంతో కిటకిటలాడిపోయి జన సముద్రాన్ని తలపించాయి. ప్రజల్లో వైసిపికి వచ్చిన భారీ స్పందన చూస్తుంటే ఈ సారి ఎన్నికల్లో హిందూపురం టిడిపి కంచుకోట బద్దలు కావడం ఖాయమని ఆ పార్టీ శ్రేణుల్లో ధీమా వ్యక్తమవుతోంది. హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మల విజయం తథ్యమని పేర్కొంటున్నారు. సిఎం షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.35 గంటలకు హిందూపురంలో వుండాల్సినప్పటికి గంట ఆలస్యంగా ప్రారంభమైంది. 11.30 గంటలకు స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో హెలికాప్టర్‌లో దిగిన సిఎంకు నాయకులు స్వాగతం చెప్పేందుకు పుష్పగుచ్ఛాలు అందించబోగా ఇప్పటికే పర్యటన ఆలస్యమైంది జనం మండుటెండలో నిరీక్షిస్తున్నారు అంటూ జగన్ నేరుగా బస్సులో బయలుదేరారు. అంబేద్కర్ సర్కిల్‌కు ఒకటిన్నర కిలోమీటర్ దూరం మాత్రమే వున్నప్పటికి సభ ప్రదేశం వద్దకు చేరుకోవడానికి అరగంట సేపు పట్టింది. బస్సులో సిఎం జగన్ రెండు చేతులు పైకెత్తి అభివాదం చేయగా రోడ్డుకు ఇరువైపులా జనం జగన్‌ను చూసేందుకు ఎగబడ్డారు. బస్సులో ముందు భాగం జగన్ పక్కన పార్టీ ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి కూర్చున్నారు. 12.10 గంటల నుండి 12.50 వరకు సిఎం ప్రసంగించారు. మిట్ట మధ్యాహ్నం కావడంతో 40 డిగ్రీల ఎండలోను ప్రజలు అభిమానం చెక్కుచెదరలేదు. జగన్ ప్రసంగం వినేందుకు ఉత్సుకత చూపించారు. ప్రసంగం ప్రారంభించే ముందు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని ముస్లిం సాంప్రదాయం రీతిలో జగన్‌ను సత్కరించారు. జగన్ తన ప్రసంగంలో చంద్రబాబు అండ్ కూటమి పార్టీలపై మాస్ వార్నింగ్ స్పీచ్ ఇవ్వగా జనం నుండి పెద్దఎత్తున స్పందన కనిపించింది.


**FORMAT C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011
(Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of candidate : **Thopudurthy Prakash Reddy, resident of D.No.1-44, Thopudurthy Village, Atmakur Mandal, Anantapuramu District**

Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party (Y.S.R.C.P.)**

Name of Election : **Andhra Pradesh Legislative Assembly 2024**

Name of Constituency : **155 - Raptadu**

I, **Thopudurthy Prakash Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl No. | Pending Criminal Cases | | | Details about cases of Conviction for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and status of case | Section(s) of the Act concerned & brief description of offence(s) | Name of the court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT DHARMAVARAM | CRIME NO 711/2021 & PENDING | 188 IPC-Disobedience to order duly promulgated by public servant,<br>341 IPC Wrongful Restraint,<br>143 IPC Punishment for Unlawful Assembly.<br>149 IPC- Unlawful Assembly. | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT ANANTAPUR | CC NO 2/2019 & PENDING | 188 IPC- Disobedience to order duly promulgated by public servant,<br>506 IPC criminal intimidation.<br>153 (A) - promoting enmity between different groups. | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT ANANTAPUR | CC N0. 958/2018 & PENDING | 506 of IPC -Criminal intimidation | NOT APPLICABLE | NOT APPLICABLE |


## సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసుకోండి

**మొదటిపేజీ తరువాయి...** సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ రోజుకి బారికేడింగ్, తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న రౌడీ షీట్లు, ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరాతీశారు. ఆయా గ్రామాల్లో గత ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఘటనలను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాల సూచించారు. గత ఎ న్నికల్లో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలకు భరోసా కలిగేలా కృషి చేయాలన్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఎన్నికల వేళ అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని సూచించాలన్నారు. అంతేకాకుండా.. ఆయా గ్రామాల్లోని ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. ప్రశాంత ఎన్నికల కోసం ్రజలను చైతన్యం చేశారు. నిర్భయంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీతోపాటు తాడిపత్రి డిఎస్ప సిఎం గంగయ్య, తాడిపత్రి రూరల్ యుపిఎస్ సిఐ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్సై సాగర్, పెద్దవడుగూరు ఎస్సై శ్రీనివాసులు వెంట వెళ్లారు.

## పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకునేలా చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను తనిఖీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక నియోజకవర్గానికి సంబంధించి మూడు మండలాలు వున్నాయని మిగిలి మండలాలు శ్రీసత్యసాయి జిల్లాలో వున్నాయని, పోలింగ్ పర్సనల్స్, అభ్యర్థుల పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో కొంచెం గందరగోళం వుందని స్పష్టత ఇవ్వాలని కోరడంతో ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన వారు ఇక్కడికి శిక్షణకు వచ్చామని ఇక్కడ ఓటు హక్కు కల్పించాలని కోరడం జరిగిందని, ఈ విషయంపై శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నివేదిక తెప్పించుకున్నామని వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ఎవరికి ఫాం-12 ఇచ్చామో వారందరికి వాయిస్ కాల్ మెసేజ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు రిటర్నింగ్ అధికారి వసంతబాబు, అనంతపురం రిటర్నింగ్ అధికారి జి.వెంకటేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రభాకర్‌రావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మే 7న అండర్-19 క్రికెట్ అబ్బాయిల ఎంపికలు

**అనంతపురం క్లాక్‌టవర్,మే 4,ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ 2024-25 సీజన్ కోసం జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేయడానికి మే 7న ఉదయం 9 గంటలకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమిలో ఏడిసిఏ అండర్-19 బాలుర ఎంపికలను నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నారు.1-09-2005 నుండి 1-9-2008 మధ్య జన్మించిన క్రీడాకారుల ఎంపికకు అర్హులు.అసక్తి గల అటగాళ్లు మీ ఫామ్-5,పుట్టిన తేది సర్టిఫికెట్,ఆధార్ కార్డు,స్టడి సర్టిఫికెట్ సోంత క్రికెట్ కిట్ మరియు వైట్ యునిఫామ్‌తో రావాలి.

## చంద్రబాబు అబద్దపు హామీలు నమ్మొద్దు..



మాట్లాడుతున్న బిఈడి, పిఇటి అసోషియేషన్ నేతలు

**అనంతపురం అర్బన్, మే 4 ప్రభాతవార్త**

మెగా డిఎస్సీ మొదటి సంతకం, నిరుద్యోగ భృతి 3000.. 20లక్షల ఉద్యోగాల నియామకం లాంటి కుటిల హామీలతో వస్తున్న చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలను ఎవరు నమ్మొద్దు. ముఖ్యమంత్రి నిరుద్యోగులకు న్యాయం చేస్తారని సంపూర్ణ నమ్మకం మాకు ఉందని బిఇడి అభ్యర్థుల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పిఈటి అభ్యర్థుల అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమన్న అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నిరుద్యోగులకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఏ విధంగా విస్మరించారో ఆధారాలతో సహా వెల్లడించారు. వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు లక్ష 27 వేల రెగ్యులర్ ఉద్యోగాలు అతి తక్కువ కాలంలో రిక్రూట్ చేశారన్నారు. అలాగే వైద్య రంగంలో డాక్టర్లు నర్సులు పారామీటర్ సిబ్బంది ఇలాంటి పోస్టులు 70 వేలకుపైగా భర్తీ చేశారని, గ్రూప్ వన్ గ్రూప్ 2, గ్రూప్ త్రీ డిఎస్సీ లాంటి నోటిఫికేషన్లు కూడా వదిలారన్నారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, లాలూ ప్రసాద్‌నాయక్, వెంకటేశ్వర్లు, శివ, బాలాజీనాయక్, కృష్ణప్ప, శివానంద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి పలువురి చేరిక

**కదిరి, మే 4 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గంలోని మద్దివారిగొంది పంచాయితీకి చెందిన టిడిపి మాజీ సర్పంచు కృష్ణరెడ్డి, లక్ష్మీనర్సు, వెంకటరమణ, మహ్మద్‌షరీఫ్, నజిముద్దీన్‌లు టిడిపిని వీడి వైసీపీ పార్టీలో చేరారు. శనివారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి పార్టీ క ండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారికి అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని మగ్బుల్ అహ్మద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అభివృద్ధికి పాటుపడే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మారోసారి ఆదరించండి

- తోపుదుర్తి నయనతారెడ్డి,సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు.



ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న తోపుదుర్తి నయనతారెడ్డి, సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు,నాయకులు

**అనంతపురం రూరల్,మే04,ప్రభాతవార్త:**

రాప్తాడు నియోజకవర్గాని అభివృద్ధి కోసం పాటు పడుతున్నా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మారోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని తోపుదుర్తి నయనతారెడ్డి, సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు,అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్,మండల కన్వీనర్ గోవింద్‌రెడ్డి కోరారు.శనివారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి,రాచానపల్లి పంచాయితీల్లో వారు స్థానిక నాయకులు,మహిళాలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి పంచాయితీలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తు వారి బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా చేసుకోవాలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు, ప్రజలు ఎంత ఇబ్బందిపడ్డారోఒకసారి అలోచన చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమందివద్దకు పోయేవారో గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు,మతలాలకు,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి



రాచానపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

వరలక్ష్మీ ఈశ్వరయ్య, వైస్ ఎంపిపి చియ్యేదుకృష్ణారెడ్డి,మాజీ ఎంపిపి సూర్యనారాయణరెడ్డి,సిపిసి చైర్మన్ జయకృష్ణరెడ్డి,మాజీ రవిశంకర్‌రెడ్డి,ఉప సర్పంచులు బండి రమాదేవిభాస్కర్, వరలక్ష్మి సుబ్రమణ్యం,సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వై.రామకృష్ణారెడ్డి, పూజారి రామ్మోహన్,అశోక్ ఆనంద్‌రెడ్డి, కొండారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్యామ్,వెంకటేష్,బోయ లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్,హర్షవర్ధన్, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆనందప్ప,వెంకటేష్‌లు, అంజినేయులు,నరసింహులు, హేమంత్, బాలు,నారాయణరాజు,నరేష్,క్రిష్టప్ప,ప్రశాంత్‌కుమార్,యశ్వంత్,శివారెడ్డి,నలపరెడ్డి,రామస్వామిచకట్ల శీనా,గణేష్,గోపాల్, రాజారెడ్డి,కృష్ణంరాజు, కొండారెడ్డి, కృష్ణ,బండి ఆదెప్ప శంకర్,రామాంజి,చిట్టి,భానుకోట శివ, రామాంజినేయులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## పలు టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరిక



వైసిపిలోకి చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.వైస్ ఎంపిపి చియ్యేదు కృష్ణారెడ్డి.

**అనంతపురం రూరల్,మే04, ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం చియ్యేదు గ్రామానికి చెందిన పలు టిడిపి కుటుంబాలు వైసిపిలోకి చేరారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్ ఎంపిపి చియ్యేదు కృష్ణారెడ్డి,స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు చిత్ర సుధాకర్,మాజీ వార్డు సభ్యులు రాజప్పగారి నారాయణ స్వామి,పల్లి మల్లిరెడ్డి,పల్లిసాంబశివరెడ్డి, దుబమ్మగారి రామాంజినేయులు వైసిపిలోకి రావడంతో వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ చియ్యేదు పంచాయితీని గతంలో మంత్రిగా ఉన్న పరిటాల సునీత ఏమాత్రం అభివృద్ధి చేసిన పాపనపోలేదని,కాని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినపట్టీ నుంచి మా గ్రామానికి తన స్వంత గ్రామంగా భావించి చియ్యేదుని ఏంతో అభివృద్ధి చేయడం జరిగిందని, వైస్ ఎంపిపి చియ్యేదు కృష్ణారెడ్డి,గ్రామ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి బాటలో నడిపించడంతో వైసిపి చేస్తున్న మంచిపనులు, సంక్షేమ పథకాలకు అకర్షితులమై మేము వైసిపిలోకి చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి,రామిరెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## కెకె కాలనీలో పలు టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరిక



వైసిపిలోకి చేరిన వారితో తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి,వైసిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్

**అనంతపురం రూరల్, మే 04, ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఆదర్శనగర్‌కు చెందిన పలు టిడిపి కుటుంబాలు వైసిపిలోకి చేరారు. వైసిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్,స్థానికనాయకులఆధ్వర్యంలో వెంకటేష్, పోతలయ్య, రాజు, సాలేహ,గంగాధర్,రమేష్,తజూ వైసిపిలోకి రావడంతో వీరికి తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కక్కలపల్లి కాలనీ పంచాయితీని గతంలో మంత్రిగా ఉన్న పరిటాల సునీత ఏమాత్రం అభివృద్ధి చేసిన పాపనపోలేదని,కాని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినపట్టీ నుంచి మా గ్రామానికి తన స్వంత గ్రామంగా భావించి పంచాయితీని ఏంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాయకులు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి బాటలో నడిపించడంతో వైసిపి చేస్తున్న మంచిపనులు,సంక్షేమ పథకాలకు అకర్షితులమై మేము వైసిపిలోకి చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రామస్వామి,నాయకులు రఫి,లాలేసాబ్,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదానం

**అనంతపురం రూరల్,మే04,ప్రభాతవార్త**

అనంత అర్బన్ వైసిపి సీనియర్ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి కుమారుడు యోగేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రుద్రంపేట అనిల్‌కుమార్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శనివారం గోటుకూరు వద్ద గల బేరాక ఆనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి యోగేశ్వర్‌రెడ్డి నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనిల్ మిత్ర బృందం నరేంద్ర, లాల్‌సాబ్, హుసేన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



యోగి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్న దృశ్యం

# 'కన్నప్ప' షూట్ పూర్తిచేసిన అక్షయ్‌కుమార్



డైనమిక్ హీరో విష్ణు మంచు తాజా చిత్రం 'కన్నప్ప'. ఇందులో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులో డాక్టర్ మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్‌కు మార్, ప్రభాస్, బ్రహ్మానందం వంటి వారు నటిస్తున్నారు. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ కూడ షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన సీన్స్‌కు సంబంధించి షూటింగ్‌ను కంప్లీట్ చేశారు. ఈమేరకు అక్షయ్‌కుమార్‌తో పనిచేసిన ఎక్స్‌పీరియన్స్‌ను విష్ణు సోషల్ మీడియాతో పంచుకున్నారు. మహాశివ రాత్రి రోజున విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కు విశేష స్పందన వచ్చిదన్నారు. అక్షయ్‌కుమార్ కొద్ది రోజుల క్రితం కన్నప్ప షూటింగ్‌లో జాయిన్ అయ్యారని, ఆయన తన షూట్‌ను పూర్తిచేశా రన్నారు. ఈమేరకు విష్ణుపెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఆయనతో పనిచేయటం హ్యాపీగా ఉందని, ఎంతో నేర్చుకున్నానని అన్నారు. ఈప్రయాణం ఎంతో విలువైందని తెలిపారు. మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈచిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్టు షూటింగ్ చివరి దశకు చేరుకుంది. త్వరలో దీన్ని పూర్తిచేసి ప్రమోషన్స్‌ను కూడా స్టార్ట్‌చేయనున్నారు.

# భారీఎత్తున రిలీజ్‌కు 'సత్య' రెడీ



ప్రతి నాన్న, కొడుక్కి ఏమిద్దామా అని ఆలోచించే సొసైటీ మనంది. అలాంటి సొసైటీలో నా వల్ల అమ్మా, నాన్నలు ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే కొడుకు కథతో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా 'సత్య'. హరరేశ్, ప్రార్థనా సందీప్‌లు జంటగా నటించిన ఈచిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకుడు., శివమ్ మీడియా బ్యానర్ లో శివ మల్లాల నిర్మాతగా తెరకెక్కిన ఈచిత్రాన్ని మే 10న విడుదల చేయనున్నట్టు యూనిట్ తెలిపింది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న సత్య చిత్రానికి సెన్సార్ బోర్డు యు సర్టిఫికెట్ అందించి. ఈసందర ్భంగా నిర్మాత శివమల్లాల మాట్లాడారు. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మే 10న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, సత్య సినిమా తెలుగులో పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# 'దేవకీ నందన వాసుదేవ' ఫస్ట్ సింగిల్ రిలీజ్



సూపర్‌స్టార్ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్ తన రెండో చిత్రం దేవకీనందన వాసుదేవ..లో మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్నారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించారు. ఆధ్యాత్మిక అంశాలతో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు. సాయిమాధవ్ బుర్రా డైలాగులు రాశారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ చిత్రాన్ని నిర్మించారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఫస్ట్‌సింగిల్ ఏమయ్యిందే ప్రోమోతో టీజర్ చేసిన తర్వాత మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోను విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.. అశోక్ గల్లా అందంగా కన్పించారు.. ఆయన డ్యాన్స్ కూల్‌గా ఉంది. లవ్‌ట్రాక్ అందంగా ఉంది.



న్యూ ఫొటో షూట్ మృణాల్ ఠాకూర్

# 'లక్ష్మీ కటాక్షం'



మహతి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి యు. శ్రీనివాసులరెడ్డి, బి.నాగేశ్వరరెడ్డి, వహీద్ షేక్,కే.పురుషోత్తంరెడ్డి నిర్మించినచిత్రం లక్ష్మీ కటాక్షం. పొలిటికల్ సెటైరికల్ డ్రామాతో రాబోతోంది. ఓటర్లే వారి ఓటుకు ఒక రేటు ఫిక్స్‌చేసుకుని నాయకులను ముప్పుతిప్పలు పెడుతూ డ్రామాతోపాటు, హాస్యం జోడించారు. మే 10న థియేటర్లలో విడుదల చేయనున్నారు.

# 'ప్రేక్షకుల స్పందన ఆనందాన్నిస్తోంది'



అభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం మై డియర్ దొంగ.. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్‌గౌడ్, తదితరులు నటిస్తున్నారు. బిఎస్ సర్వాంగ కుమార్ దర్శకత్వం వహించారు. క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజుల మహేశ్వర్‌రెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఆహాలో విడుదలైన ఘన విజయం సాధించింది. యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. నిర్మాత మహేశ్వర్‌రెడ్డి, నిఖిల్, స్నేహల్, దర్శకుడు సర్వాంగకుమార్, హీరో అభినవ్ గోమటం తదితరులు మాట్లాడారు.

# యూత్ మెచ్చేలా పతంగ్



ఇప్పటి వరకు భారతీయ సినిమాలో తొలిసారి పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్.. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నె, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమ రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తోపాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. టీజర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా టీజర్‌ను విడుదల చేశారు.






# వైట్ ఈజ్ ఆల్వేస్ రైట్



వార్డ్‌రోబ్ ముందు నిల్చొని ఏం వేసుకోవా లబ్బా అన్న సందేహం వచ్చిన ప్రతిసారీ తెలుపు రంగుకి ఓటెయ్య మంటారు ఫ్యాషన్ నిపుణులు. వైట్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేది వారి నినాదం. అందుకు కారణాలు ఏమిటంటే..

తెలుపు వేసుకునవారికే కాదు.. చూపరులకూ తెలియకుండానే ప్రశాంతతను అందిస్తుంది. ఏ రంగుతోనైనా ఇట్టే జత కట్టేస్తుంది. అందుకే ఫ్యాషన్ ప్రపంచంలో దీనిది ఎప్పుడూ ప్రత్యేక స్థానమే! సంప్రదాయపరంగానూ పవిత్రత, శాంతి, స్వచ్ఛతకు చిహ్నాలుగా భావిస్తాం. వివాహ వేడుకలోనూ ధవళ వర్ణానికి చోటిస్తాం. ఇదంతా సరే కానీ.. ఇప్పుడు ఈ రంగు ప్రస్తావన ఎందుకంటారా? అసలే వేసవి. మండే ఎండలకు తోడు.. ఉక్కిరిబిక్కిరి చేసే ఉక్కపోత ఒకటి. వాతావరణం ఎలాగున్నా తమకంటూ ఓ ప్రత్యేకత ఉండాలి. ఎల్లప్పుడూ పర్‌ఫెక్ట్‌గా ఉండాలి అనుకుంటుంది ఈ తరం. అలాంటివారికి తాజాగా కనిపించేలా మాయ చేసే వైట్‌నే సూచిస్తున్నారు ఫ్యాషనిస్టులు. పైగా ఇప్పుడు ఆల్‌వైట్ స్టైల్ స్టేట్‌మెంట్‌గానూ మారింది. కాస్త వదులుగా ఒంటికి హాయినిచ్చే కాటన్,లినెన్, ఖాదీ రకాలను ఎంచుకుంటే సరి. మేనికీ చల్లదనం రోజంతా ఉత్సా హంగానూ ఉండొచ్చు. కుర్తీ-ప్యాంట్, జీన్స్ మీద టాప్, లాంగ్ స్కర్ట్- క్రాప్‌టాప్, రఫుల్ ఫ్రాక్.. మీ స్టైల్‌కి తగ్గట్టుగా ఎంచుకోవడమే తరవాయి. మరి వేడుకప్పుడో అంటే..దానికీ సిద్ధమైన డిజైన్లు మార్కెట్‌లో ఉన్నాయి. కుర్తీ-పెన్సిల్ కట్ ప్యాంట్, షరారా, సైడ్ స్లిట్, ఫ్రంట్ స్లిట్ లాంగ్ ఫ్రాంక్‌లు, లెహెంగాలూ, చీరలకూ కొదవేం లేదు. అవసరమైతే డ్రెస్‌లకు కలంకారీ, పట్టు, డై వేసిన భిన్న రకాల దుపనపట్టాలను జోడించుకుంటే సరి. తెలుపు వస్త్రాలకు ఎక్కువ నగల అవసరమై ఉండదు. అంటే మినిమల్ మంత్రం పనిచేస్తుందన్న మాట. కాలేజీ అయినా, ఆఫీసుకైనా.. వేడుకలైనా.. స్నేహితులతో సరదా సమయ మైనా కళ్లు మూసుకుని తెలుపును ఎంచేసుకోండి. ప్రకృతి కాంతలా.. మోడరన్ దేవకన్యలా మెరిసిపోతారంటే నమ్మండి. ❐





# చెలి

# మహిళలు రాజకీయాల్లో రాణించేలా..



అడవాళ్లకు రాజకీయాలెందుకు అని చిన్నచూపు చూసే మగవాళ్లున్నట్లే. అమ్మో రాజకీయాలా అని భయపడి వెనకడుగు వేసే మహిళలూ ఉన్నారు. ఇందుకు కారణం.. ఒక్కసారి ఈ రంగంలోకి అడుగుపెడితే, ఆమె స్త్రీత్వాన్ని లక్ష్యంగా చేసుకుని.. వివక్ష చూపించేవారు కొందరైతే, తన్ని నిలువ రించడానికి ఆమె వ్యక్తిత్వాన్నే హననం చేయాలను కునేవారు ఇంకొందరు. ఈ పరిస్థితిని మార్చి వారిని రాజకీయాల్లో రాణించేలా చేయాలనుకున్నారు భోపాల్‌కి చెందిన కాంక్షి అగర్వాల్. ఇందుకోసమే మొదటిసారి మహిళలకోసం 'నేత్రి'ని స్థాపించారు. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో మహిళలకు ప్రయోనం కలిగేవి ఉండాలంటే వారి ప్రాతినిత్యం ఎక్కువగా ఉండాలి. మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం మహిళల శానిటరీ న్యాప్‌కిన్లపై 18 శాతం జీఎస్‌టి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందుకు కారణాలను అన్వేషిస్తుంటే జీఎస్‌టి శ్లాబులను నిర్ణయించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కౌన్సిల్‌లో ఒక్క మహిళ కూడా లేరని తెలిసి ఆశ్చర్యపోయా. ఒకవేళ అందులో స్త్రీలు ఉంటే ఈ నిర్ణయాన్ని అడ్డుకునేవారు. లేంటే కనీసం ప్రశ్నించేవారు. ఇదే కాదు.. ఏ చట్టం చేసినా ఆడవారి ప్రాధాన్యం ఉన్నప్పుడే దేశం అభివృద్ధిపథంలో పయనిస్తుంది. ఇందుకోసం తప్పనిసరిగా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితేనే అసమానతలు తగ్గేది అంటారు కాంక్షి. ఈమెది మధ్యప్రదేశ్‌లోని భోపాల్. అక్కడే ఎంటెక్ పూర్తి చేశారు. ఆపై ముంబయిలోని టాటా సోషల్ సైన్సెస్ నుంచి అర్బన్ పాలసీ అండ్ గవర్నెన్స్‌లో మాస్టర్స్ చేశారు. అదే సమయంలో లెజిస్లేటివ్ ఎయిడ్ టు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ (ఎల్ఎఎమ్‌పి) ఫెలోషిప్ రూపంలో ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసే అవకాశం లభించింది. అప్పుడప్పుడ మహిళల సంఖ్య తక్కువగా ఉండటం చూసి రాజకీయాల్లో వారి సంఖ్య పెరిగేలా కృషి చేయాలనుకున్నారు. ఆ ప్రయత్నంలోనే ఐఐఎం బెంగళూరు సోషల్ లాంచ్ ప్యాడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నేత్రీ ఫౌండేషన్ పేరుతో ఇంక్యుబేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు.

**గ్రామాలే ప్రాతిపదికగా..**

మహిళలు.. ఎన్నికల్లో పోటీ చేయడానికీ, రాజకీయ నిపుణులుగా, రాజకీయ సంస్థల వ్యవస్థాపకులుగా మారడానికీ కృషి చేస్తుంది నేత్రి. ఇందుకోసం ప్రత్యేక కోర్సులను నిర్వహించడంతో పాటు, ఆయా పార్టీల తరఫున రాజకీయ అభ్యర్థులకూ, ఔత్సాహికులకూ అవసరమైన శిక్షణ, నైపుణ్యాలను అందచేస్తుంది సంస్థ. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి ఒక్కో మెట్టూ ఎక్కుతూ పాలిటిక్స్‌లో ఎలా రాణించాలి? ఎన్నికల వ్యవస్థ ఎలా ఉంటుందనే విషయాలెన్నో నేర్పిస్తారు. ఇందుకు బూత్ మేనేజ్‌మెంట్, నియోజక వర్గాల నిర్వహణ, నామినేషన్లు వేయడం, ఆర్గనైజింగ్ స్కిల్స్, సోషల్ మీడియా ఖాతాల నిర్వహణ వంటి విషయాలపై క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పిస్తారు. కార్యనిర్వాహక వ్యవస్థ, శాసనసభల పనితీరు, ప్రభుత్వ పాలసీల అమలు గురించీ శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ప్రముఖ రాజకీయ పార్టీలు, పబ్లిక్ పాలసీ నిపుణులు, న్యాయకోవిదులతో కలిసి చర్చావేదికలు నిర్వహించడం, తరగతులు చెపినపంచడం వంటివెన్నో చేసానతరు. భోపాల్‌తో పాటు బరేలీ, రాయ్‌బరేలీ, అమేథీ.. వంటి ప్రాంతాల్లోని మహిళలతో కలిసి పనిచేశారు. ప్రస్తుతం బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ సేవలందిస్తున్నారు.



కాంక్షి.. జెండర్ యాక్టివిస్ట్ మాత్రమే కాదు. టెక్నాలజీ, సోషల్ జెండర్, పాలిటిక్స్‌పై పనిచేస్తున్న పాలసీ రిసెర్చర్ కూడా. ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌లెన్నో అందుకున్నారు. తన కృషికిగానూ ఐక్యరాజ్యసమితి అందించే కరమ్‌వీర్ చక్ర అవార్డునీ రెండుసార్లు అందుకున్నారు. ఇక భవిష్యత్తులో ఆమె సారథ్యంలోనైనా మహిళా సాధికారత సాధనయమవుతుందని ఆశిద్దాం. ❐

# దేవుడి ప్రేమ అనంతం

'ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను' (యెషయా 66:13), 'స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండా తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరవను, చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను' (యెషయా 49:15). నేడు 'మదర్స్‌డే', అంతర్జాతీయ తల్లుల దినోత్సవం'. అమ్మ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇందులో మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రేమ గురించి అసలు వర్ణించడం మన చేత కాదు. దేవాదిదేవుడు తన ప్రేమను 'తల్లి ప్రేమ'తో పోలుస్తున్నాడు. అమ్మ అన్నివేళలా తన పిల్లలను కనిపెట్టుకుని ఉండలేకపోవచ్చు. తను ఒక మనిషే కదా! ఆమెకు విశ్రాంతి అవసరమే, సంపాదన అవసరమే కదా, అయినా నిద్రలోనైనా, పనులోనైనా తన పిల్లలను ఒక కంట కనిపెడుతూనే ఉంటుంది. దేవుడి ప్రేమ ఎంత గొప్పది అంటే, ఆయన మనల్ని తన అరచేతిలో చెక్కుకున్నాడు. తల్లి అయినా మర్చిపోతుందేమో కానీ దేవుడు మనల్ని మర్చిపోడు. ఆయనే మనల్ని సృష్టించాడు కాబట్టి, మనకోసం తన ప్రాణాలి అర్పించాడు. మనం ఆయనను సేవించాలని, ఆయనతో సహవాసం కలిగి ఉండాలని దేవుడి ఆకాంక్ష.



కాబట్టి తల్లికంటే అమితంగా ప్రేమించే దేవుడితో మనం పయనిద్దాం.

- పి. వాణిపుష్ప

అంతర్వాణి

# నిమిషానికి ఇరవైసార్లు..

'వాలు కనులదానా నీ విలువ చెప్పుమైనా' అంటూ.. ఆడవాళ్ల కళ్లను వర్ణిస్తూ పాటలు ఎన్నో.. అయితే కళ్లని అందంగా అలంకరించుకోవడమే కాదు, వాటిని కాపాడుకోవడంలోనూ మనమే ముందున్నామట. ఎలాగంటారా.. స్త్రీలు నిమిషానికి ఇరవైసార్లు కనురెప్పలు వేస్తే, మగవారు 11 సార్లు మాత్రమే రెప్పవేస్తారని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల కళ్లల్లోని దుమ్మూధూళి బయటికి వచ్చి పొడిబారడం, మంట, దురద వంటి సమస్యలూ తగ్గుతాయట. ❐

# రుచికరమైన వడియాలు

## టొమాటా అటుకులతో..

కావలసినవి : టొమాటోలు-అర కిలో, అటుకులు-మూడు కప్పులు, ఉప్పు-రుచికి తగినంత, నువ్వులు-ఐదు చెంచాలు, జీలకర్ర-రెండు చెంచాలు.



తయారీ : టొమాటోలను మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో నువ్వులు, జీలకర్ర ఉప్పు, అటుకులు వేసి అర గంట నానబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చెంచా చొప్పున తీసుకుంటూ.. ట్రేలో చిట్టి గారెలంత సైజులో పల్చటి వడియాలు వేసి.. ఎండబెట్టాలి. సాయంత్రం లోనికి తెచ్చి, రెండో రోజు కూడా ఎండబెట్టాలి. వీటిని తడి లేని డబ్బాలో నిలవ చేసుకుంటే సరి.

## గోధుమ పాలతో...

కావలసినవి : గోధుమలు-4 కప్పులు, ఉప్పు-రుచికి తగినంత, జీలకర్ర-2, చెంచాలు, పచ్చిమిర్చి ముద్ద చెంచా, ఇంగువ-చిటికెడు.



తయారీ : గోధుమలను ముందు రోజు రాత్రి నానబెట్టాలి. మర్నాడు ఉదయం ఆ నీళ్లు తీసేసి.. కప్పు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేసి, వడకట్టి గోధుమ పాలు తీయాలి. ఆ పిండిలో ఇంకొన్ని నీళ్లు పోసి మరోసారి వడకడితే ఇంకొన్ని పాలు వస్తాయి. ఈ పాలను మందపాటి పాత్రలో పోసి.. మరిగించాలి. అందులో పచ్చిమిర్చి ముద్దు. ఉప్పు, జీలకర్ర, ఇంగువలను వేయాలి. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ ఉడికించి, పాలు చిక్కబడిన తర్వాత దించేయాలి. చల్లారేసరికి ఇంకొంచెం గట్టిపడి, పిండిలా తయారవుతుంది. దీంతో పాలిథిన్ కాగితం మీద వడియాలు వేసి, ఎండబెట్టాలి. పచ్చిగా అనిపిస్తే రెండోరోజు కూడా ఎండ బెట్టి, భద్రం చేసుకోవాలి. నూనెలో వేయించిన ఈ వడియాలు అన్నంలో నంజుకోవడానికే కాదు చిరుతిండిగానూ బాగుంటాయి. ❐